# తోటకూర ప్రసాద్

## అమెరికా దేశపు పౌరసత్వం పొందడం ఎలా?



* అమెరికా దేశంలో ఉన్న వనరులు, అవకాశాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఏదో విధంగా అమెరికా చేరుకొని అమెరికా దేశపు పౌరసత్వాన్ని పొంది స్థిర నివాసం ఏర్పరుచుకోవాలనే కలలు కంటూ ఉంటారు. అయితే కొద్ది మంది మాత్రమే ఈ కలలను సాకారం చేసుకోగల్గుతారు.

* 2016 సంవత్సరంలో దాదాపుగా పది లక్షల మంది అమెరికా పౌరసత్వానికై దరఖాస్తు చేసుకోగా ఏడు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల మందికి అమెరికా దేశ పౌరసత్వం లభించింది.

* అమెరికా ప్రభుత్వపు నివేదిక ప్రకారం 2016 లో లక్షా మూడు వేల ఇదు వందల యాభై (1,03,550) మంది మెక్సికన్ దేశస్తులు, 46,100 మంది ప్రవాస భారతీయులు, 41, 285 మంది ఫిలిప్పీన్స్ దేశస్తులు అమెరికా పౌరసత్వాన్ని పొందగల్గారు.

* అమెరికా దేశపు పౌరసత్వాన్ని మూడు రకాలుగా పొందే అవకాశం ఉంది:

1. అమెరికా దేశంలో జన్మించడం ద్వారా
2. వారసత్వపు హక్కు ద్వారా
3. తగిన అర్హతలు సంపాదించడం ద్వారా

### 1. అమెరికా దేశంలో జన్మించడం ద్వారా:

* అమెరికా దేశంలో ఉన్న ఏ 50 రాష్ట్రాల్లో జన్మించినా లేదా అమెరికా అధీనంలో ఉన్న పోర్టోరీకో, గ్వామ్, యూ.ఎస్. వర్జిన్ ఐలాండ్స్, మరియు నార్తర్న్ మరయానా ఐలాండ్స్ లో 1986 తరువాత జన్మిస్తే.

### 2. అమెరికా దేశం వెలుపల జన్మించిన పిల్లలకు వారసత్వపు హక్కు ద్వారా:

i. అమెరికా పౌరులైన దంపతులకు (కనీసం ఒకరు అమెరికాలో గతంలో గాని ప్రస్తుతం గాని నివాసం ఉండి ఉండాలి) జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం లభిస్తుంది.

ii. దంపతులలో ఒకరికి మాత్రమే అమెరికా దేశపు పౌరసత్వం ఉంటే - ఆ పౌరసత్వం ఉన్న వారు పిల్లలు పుట్టే సమయానికి

కనీసం 5 సంవత్సరాలు అమెరికాలో నివసించి ఉండి ఉండాలి. అమెరికా దేశపు పౌరసత్వం ఉన్న వారు ఈ 5 సంవత్సరాల అమెరికా నివాసంలో, 14 సంవత్సరాల వయస్సు దాటిన తరువాత కనీసం 2 సంవత్సరాలు అమెరికాలో ఉండి ఉండాలి.

అప్పుడు వారికి పుట్టిన పిల్లలకు కూడా పౌరసత్వం లభిస్తుంది.

a. ప్రత్యేక పరిస్థితులు:

ఈ క్రింది పరిస్థితులలో పైన పేర్కొన్న 5 సంవత్సరాల కాల పరిమితి వర్తించదు:

i. ఇతర దేశాల్లో ఉండి అమెరికా సైనిక అధికారిగా పనిచేస్తున్నప్పుడు

ii. ఇతర దేశాల్లో అమెరికా ప్రభుత్వపు అధికారిగా పనిచేస్తున్నప్పుడు

iii. ఇతర దేశాల్లో కొన్ని అంతర్జాతీయ సంస్థల ద్వారా పనిచేస్తున్నప్పుడు

iii. పెళ్లి కాకుండా సహజీవనం ద్వారా పిల్లలు కలిగినప్పుడు –

* తల్లి అమెరికా దేశపు పౌరురాలై ఉండి తండ్రి కాకపోతే – తల్లి తనకు పిల్లలు పుట్టే సమయాని కి ఒక సంవత్సరం ముందు అమెరికా దేశంలో నివసించి లేదా నివసిస్తూ ఉండి ఉండాలి
* తండ్రి అమెరికా పౌరుడై ఉండి తల్లి కాకపోతే – తండ్రి రాతపూ-ర్వకంగా ఆ పుట్టిన శిశువుకు
o తానే తండ్రినని
o ఆ శిశువు 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు అవసర-మైన ఆర్థిక సహాయం అందిస్తా-నని
o ఆ శిశువు జననానికి ముందు తండ్రి కనీసం 5 సంవత్సరాలు అమెరికాలో నివసించి ఉండాలి. ఈ 5 సంవత్సరాల అమెరికా నివాసంలో, 14 సంవత్సరాల వయస్సు దాటిన తరువాత కనీసం 2 సంవత్సరాలు అమెరి-కాలో ఉండి ఉండాలి.

### 3. తగిన అర్హతలు సంపా-దించడం ద్వారా: (N-600)

కనీసం 5 సంవత్సరాల పాటు గ్రీన్ కార్డు కలిగి ఉండాలి మరియు

* 18 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి
* పౌరసత్వానికై దరఖాస్తు చేసేనాటికీ కనీసం 3 నెలలు ముందుకాలం అమెరికాలో ఉండి ఉండాలి.
* పౌరసత్వానికై దరఖాస్తు చేసేనాటికీ ఈ 5 సంవత్సరాల కాలంలో కనీసం 30 నెలలు అమెరికాలో ఉండి ఉండాలి
* దరఖాస్తు చేసిన నాటి నుండి పౌరసత్వం పొందే వరకు అమెరికా దేశంలో నివసిస్తూ ఉండాలి. ( కాని సెలవులపై విదేశీ ప్రయాణాలు చేయవచ్చు)
* అమెరికా దేశపు చరిత్ర, ప్రభుత్వ పరిపాలనా విధానం తెలిసి ఉండి ఆంగ్ల భాష చదవ డం, రాయడం, మాట్లాడటం కొంత వరకైనా వచ్చి ఉండాలి.
* అమెరికా రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవిస్తూ, భాధ్య-తాయుతమైన వ్యక్తిగా మెలిగి ఉండాలి.

అమెరికా పౌరసత్వం ఉన్న వారితో వివాహం జరిగితే

* కనీసం 3 సంవత్సరాలు పాటు గ్రీన్ కార్డు కలిగి ఉండాలి
* 18 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి
* పౌరసత్వానికై దరఖాస్తు చేసేనాటికీ కనీసం 3 నెలల ముందుకాలం అమెరికాలో ఉండి ఉండాలి.
* ఆ 3 సంవత్సరాల కాలం పూర్తయి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసి పౌరసత్వం పొందే వరకు వైవాహిక బంధంలోనే ఉండి ఉండాలి.
* పౌరసత్వానికై దరఖాస్తు చేసేనాటికీ ఈ 3 సంవత్సరాల కాలంలో కనీసం 18 నెలలు అమెరికాలో ఉండి ఉండాలి
* దరఖాస్తు చేసిన నాటి నుండి పౌరసత్వం పొందే వరకు అమెరికా దేశంలో నివసిస్తూ ఉండాలి. ( కాని సెలవులపై విదేశీ ప్రయాణాలు చేయవచ్చు)
* అమెరికా దేశపు చరిత్ర, ప్రభుత్వ పరిపాలనా విధానం తెలిసి ఉండి ఆంగ్ల భాష చదవడం, రాయడం, మాట్లాడటం కొంతవ-రకైనా వచ్చి ఉండాలి.
* అమెరికా రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవిస్తూ, భాధ్య-తాయుతమైన వ్యక్తిగా మెలిగి ఉండాలి.

## గ్రీన్ కార్డు పొందడానికి కావలసిన అర్హతలు: ( I-485)

ఈ క్రింది పేర్కొన్న విధంగా గ్రీన్ కార్డు పొందవచ్చు –

1. కుటుంబ బంధం ద్వారా
2. ఉద్యోగం ద్వారా
3. పెట్టుబడి పెట్టడం ద్వారా
4. ప్రత్యేక పరిస్థితులలో
5. శరణార్థులు లేదా కాంది-

శీకులు
6. లాటరీ సిస్టం ద్వారా
7. పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా

## 1. కుటుంబ బంధం ద్వారా గ్రీన్ కార్డు :

* అమెరికా పౌరసత్వం లేదా గ్రీన్ కార్డు ఉన్నవారితో వివాహం జరిగితే
* మీ తల్లిదండ్రులు అమెరికా పౌరులు లేదా గ్రీన్ కార్డు ఉన్న-వారు అయితే ( ఒకవేళ తల్లి-దండ్రులు గ్రీన్ కార్డు ఉన్న వారు అయితే, వారి పిల్లలు అవివా-హితులుగా ఉన్నప్పుడు మాత్రమే అర్హులు)
* కనీసం 21 సంవత్సరాల వయస్సు ఉన్న మీ సోదరుడు లేదా సోదరి అమెరికా దేశపు పౌరులై ఉంటే
* అమెరికా పౌరసత్వం ఉన్న-వారితో పెళ్లి నిశ్చయమైతే
* మీ తల్లి లేదా తండ్రికి అమెరికా పౌరసత్వం కలిగిన వారితో వివాహం నిశ్చయమైన-ప్పుడు, మీరు కూడా గ్రీన్ కార్డు కు అర్హులే.

## 2. ఉద్యోగం ద్వారా గ్రీన్ కార్డు

* వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వారి యాజమాన్యం ద్వారా గ్రీన్ కార్డు కై దరఖాస్తు చేసుకోవచ్చు.

## 3. అమెరికాలో పెట్టుబ-డులు పెట్టడం ద్వారా గ్రీన్ కార్డు

* అమెరికాలో కనీసం 5 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టి కనీసం 5 ఉద్యోగాలను కల్పించడం ద్వారా లేదా 1 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి కనీసం 10 ఉద్యో-గాలను కల్పించడం ద్వారా

## 4. ప్రత్యేక పరిస్థితుల్లో గ్రీన్ కార్డు:

* అమెరికా దేశంలోని లాభా-పేక్ష రహిత, మతపరమైన సంస్థ-ల్లో పని చేయడం ద్వారా
* విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన వారు
* గ్రీన్ కార్డు కల్గి ఉండి అమెరికా దేశానికి వెలుపల ఒక సంవత్సరం పైగా గడిపిన వారు
* అంతర్జాతీయ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు
* అమెరికా దేశపు అవసరా-లను దృష్టిలో పెట్టుకొని ఇతర దేశం నుంచి వచ్చి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

## 5. శరణార్థులు లేదా కాం-దిశీకులకు గ్రీన్ కార్డు

* అమెరికా ప్రభుత్వం నుంచి శరణార్థులు లేదా కాందిశీకులు-గా గుర్తింపు పొందిన ఒక సంవ-త్సర కాలం తరువాత వారు గ్రీన్ కార్డు కై దరఖాస్తు చేసుకోవచ్చు.

## 6. లాటరీ పద్ధతి ద్వారా గ్రీన్ కార్డు

* కనీసం హైస్కూల్ స్థాయి విద్యార్హత కల్గి ఉండాలి లేదా గడిచిన 5 సంవత్సరాల కాలంలో 2 సంవత్సరాలు ఏదైనా ఉద్యోగం చేసి ఉండాలి.
* సాధారణంగా ప్రతి సంవత్స-రం అక్టోబర్ నెలలో కంప్యూటర్ లాటరీ పద్ధతి ద్వారా 55,000 వరకు గ్రీన్ కార్డులను జారీ చేస్తారు.

## 7. పేర్లు నమోదు చేసుకో-వడం ద్వారా గ్రీన్ కార్డు

* జనవరి 01, 1972 కి ముందు అమెరికాలో ప్రవేశించి, అమెరికా పౌరసత్వం పొందడానికి అర్హు-లైతే ప్రత్యేకంగా నమోదు చేసు-కోవడం ద్వారా గ్రీన్ కార్డు పొంద-వచ్చు. పూర్తి వివరాలకు www.prasadthotakura.com ను చూడండి

(ఈ వ్యాస రచయిత డాక్టర్. ప్రసాద్ తోటకూర గత మూడు దశాబ్దాలుగా అమెరికాలో స్థిరప-డి పలు సామాజిక సేవాకార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొంటు-న్న ప్రముఖ ప్రవాస భారతీయ నాయకుడు.)